# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 31 మే, 2026 | పేజీలు :08


## చట్టాలపై యువతకు అవగాహన




### రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

# విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** జూన్ 2న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా, విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగే వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వేదికను పూలతో ఆకర్షనీయంగా అలంకరించాలని, వేడుకల ప్రాంగణంలోపారిశుద్ధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర అవతరణ వేడుకలకు ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రముఖులను ఆహ్వానించాలని తెలిపారు. వేడుకలకు హాజరయ్యే అతిథుల కోసం తగిన సీటింగ్, తాగు నీటి సౌకర్యం, సౌండ్ సిస్టం , షామియానా, తదితర ఏర్పాట్లలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిభింబించేలా స్టాళ్ళను ఏర్పాటు చేయాలని, పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. డిఆర్‌డిఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, హౌజింగ్ పీడి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శఖాధికారి రాజేందర్, హార్టికల్చర్ అధికారి రమణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### పెళ్లి చేసుకుంటానని మోసం..

# గర్భవతిని చేసిన బావ..

నిందితుడి ఇంటి ముందు బాధితురాలి నిరసన

న్యాయం చేయాలని వేడుకుంటున్న కుటుంబ సభ్యులు..



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నమ్మించి గొంతు కోశాడు. వరుసకు బావ కావడంతో నమ్మి ఆశ్రయమిస్తే, ఆ నమ్మకాన్ని వమ్ము చేస్తూ మరదలు వరుసయ్యే యువతిని గర్భిణిని చేశాడు. పెళ్లి చేసుకోమంటే మొహం చాటేయడమే కాకుండా, బాధితురాలి పైనే దాడికి దిగిన అమానుష ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం దుబ్బతండాలో వెలుగుచూసింది. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దుబ్బతండాకు చెందిన రమావత్ అనిత, ఠాకూర్ దంపతులకు నలుగురు కుమార్తెలు. 2007లో ఠాకూర్ అనారోగ్య కారణాలతో మృతి చెందగా,

## పెద్దపల్లి బాల్య వివాహాల రహిత జిల్లాగా ప్రకటన




**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనతో పాటు మహిళా సాధికారత, అక్షరాస్యత పెంపు కోసం చేపట్టిన కార్యక్రమాలు విశేష ఫలితాలను సాధించాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్నేహ కిశోర బాలికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొనీ,మాట్లాడుతూ మాక్ పార్లమెంట్‌లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ప్రజలతో చర్చించి,వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని విధానాలను రూపొందించడమే ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనమని అన్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు లేకుండా

## ఉన్నత చదువులు అభ్యసించాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ఎస్‌పి మహేష్ బి గితే



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రతి విద్యార్థిని ఉన్నత చదువులు అభ్యసించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల కింద స్నేహ (సేఫ్టీ న్యూట్రిషన్, ఎంపవర్ మెంట్ అండ్ హెల్త్ ఫర్ అడో లేస్సెంట్) సంఘాల సభ్యుల ద్వారా మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా స్నేహ సంఘాల విద్యార్థులు అధికార పార్టీ. ప్రతిపక్ష పార్టీగా ఏర్పడి స్పీకర్ సమక్షంలో పలు అంశాలపై చర్చించారు. బాల్య వివాహాల నిర్మూలన, బాలికల హక్కులు, విద్య, వివిధ సామాజిక అంశాలపై సుదీర్ఘ చర్చ చేశారు. అందరికీ ఆయా అంశాలపై అవగాహన వచ్చేలా చక్కగా వివరించారు. అమ్మకు అక్షరమాల కింద చదువు నేర్చుకున్న వారిని సన్మానించారు. మాక్ పార్లమెంట్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి నగదు, షీల్డ్ అందించి.. అభినందించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6 వ తేదీన 99 రోజుల కార్యాచరణ ప్రకటించారని గుర్తు చేశారు. జూన్ 12 వ తేదీ వరకు 10 థీమ్ లతో వివిధ శాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి తాము ఎక్కడి నుంచి వచ్చినా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు కలెక్టర్లు, ఎ సీలు, ఇస్రో, నాసా శాస్త్రవేత్తలుగా, డా క్టర్లు, ఇంజనీర్లు, ప్రొఫెసర్లుగా విధులు నిర్వర్తిస్తున్నారని గుర్తు చేశారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, పుస్తకాలకు దగ్గరగా ఉండాలని సూచించారు. అనుకున్న ఉద్యోగాలు,

## కార్యదర్శి పనితీరు భేష్



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫయాజ్ తన అద్భుత మైన పనితీరుతో ప్రజల మన్ననలు పొందుతు న్నారు. ఆయన నిరంతరం గ్రామాభివృద్ధి కోసం శ్రమిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలు స్తున్నారని స్థానికులు కొనియాడుతున్నారు. ఆయన ప్రతిరోజు ఉదయాన్నే గ్రామానికి చేరు కుని,సమయపాలన పాటిస్తూ విధుల్లో పాల్గొం టున్నారు. గ్రామ సర్పంచ్ బియ్యని శివకు మార్,ఇతర ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ స్థానిక సమస్యలపై చర్చిస్తున్నారు. గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని తక్షణమే పరిష్కరిస్తున్నారు. అందరినీ కలుపుకుంటూ మైదంబండ గ్రామాన్ని అభి వృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందిస్తూ, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న కార్యదర్శి ఫయాజ్ పనితీరుపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రక్తదానం చేసిన ఉపసర్పంచ్



ప్రజాపక్షం/రామగిరి : శనివారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా నాగేపల్లి గ్రామ ఉపసర్పంచ్, యాసం సతీష్ ఉప సర్పంచ్ గ రక్తదానం చేసి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా యాసం సతీష్ మాట్లాడుతూ, రక్తదానం మహాదానం అని,ఒకరి ప్రాణాలను కాపాడే దుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారురక్తదానం మహా దానం అని, ఒకరి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయా లని పిలుపునిచ్చారు.మంత్రి శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ రక్తదాన కార్యక్రమం సామాజిక సేవకు నిదర్శనంగా నిలిచింది.

## పరిహారం చెల్లించే వరకు పనులు జరగనివ్వం

ప్రజాపక్షం/ముత్తారం : పరిహారం చెల్లించే వరకు పనులు జరగనివ్వమంటూ నేషనల్ హైవే రోడ్డు పనులను శనివారం భూ నిర్వా సిత రైతులు అడ్డుకున్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పోతారం గ్రామంలో జాతీయ రహదారి విస్తరణ కోసం భూములు కోల్పోతున్న రైతులు,నష్టపరిహారం చెల్లించ కుండా పనులు చేపట్టేందుకు వచ్చిన నేషనల్ హైవే అధికారులను అడ్డుకున్నారు.మూడే ళ్లుగా పరిహారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని, న్యాయం జరిగే వరకు భూముల్లో పనులు జరగనివ్వ మని వారు నిరసన వ్యక్తం చేశారు.

## తెలంగాణ అమరుల రాష్ట్ర సదస్సు విజయవంతం చేయండి

తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) కరపత్రం ఆవిష్కరణ



ప్రజాపక్షం/పెద్దపల్లి : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాల సాధనకు, ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణ లక్ష్యంతో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (TPF) ఆధ్వర్యంలో మే 26 నుండి జూన్ 2 తెలంగాణ అమరుల వారోత్సవాల సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున రాష్ట్రవ్యాప్త సదస్సును ప్రజలు విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. శనివారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సదస్సు కరపత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కేవలం ప్రత్యేక రాష్ట్రం కోసం మాత్రమే కాకుండా సామాజిక న్యాయం, స్వాభిమానం, నీళ్లునిధులు నియామకాలు,పౌర,ప్రజాస్వామిక హక్కుల సాధన కోసం సాగిందని, రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఉద్యమ లక్ష్యాలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని పేర్కొన్నారు.ఈ సదస్సులో రాచమోని నాగభూషణం, ప్రొఫెసర్ చింతకింది కాశీం,పాశం యాదగిరి, అంబటి నాగయ్య, మెంతెన సంజీవరావు, గంగపురం సత్తయ్య తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు.తెలంగాణ అమరవీరుల ఆశయాలను సాకారం చేసేందుకు, ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణ పోరాటాన్ని బలోపేతం చే సేందుకు పెద్దపల్లి జిల్లా నుండి ప్రజలు,విద్యార్థులు ,యువత, రైతులు,కార్మికులు, మహిళలు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ తరుపున విజ్ఞప్తి చేశారు.కొంతం రాజు,కాంపల్లి అంజన్న,రామిల్ల బాపు, కుమ్మరి మోహనబాబు,బొంకూరి లక్ష్మణ్,బొంగాని పత్తిష్,తదితరులు పాల్గొన్నారు.

## చివరిగింజ కొనేవరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతాం

బిజెపి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి ధ్వజం



ప్రజాపక్షం/పెద్దపల్లి : జిల్లాలో సాగు విస్తీర్ణం పంటల రాబడిని అంచనా వేయడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని, ఇది స్థానిక ఎమ్మెల్యే విజయరమణా రావు చేతగాని తనమేనని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు.ధాన్యం సేకరణను వెంటనే పూర్తి చేయాలని,చివరి గింజ కొనేవరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని సంజీవరెడ్డి స్పష్టం చేశారు. బిజెపి చేపట్టిన రైతుభరోసా యాత్రతో కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల్లో వణుకు మొదలై లారీలు సమకూర్చి ధాన్యం సేకరణ ప్రారంభించారని తెలిపారు. ఇంకా 50శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మగ్గుతోందన్న ఆయన, ఇటుకబట్టీల లారీలను ధాన్యం కొనుగోలు కొరకు వినియోగించాలని సూచించారు. బార్డాన్లు, సుతిలుతాడు చివరకు దబ్బణం సూది కూడా కేంద్ర ప్రభుత్వమే సమకూరుస్తున్నా ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శలు చేశారు. *రూ.700కోట్ల బకాయిలుండగా..*జిల్లాలో దాదాపు 360రైసుమిల్లులు ఉన్నాయని అందులో 70వరకు డీఫాల్టర్లు ఉన్నారని వారివద్ద రూ.700కోట్ల బకాయిలు ఉన్నాయని సంజీవరెడ్డి తెలిపారు. వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశాలు ఉన్నా తిరిగి వారికి ధాన్యం కొనుగోలు అనుమతులు ఎలా ఇస్తారని నిలదీశారు. ఇందులో ఎమ్మెల్యేతో పాటు అధికారులకు వాటాలు అందుతున్నాయని ఆరోపించారు.ధాన్యం తూకంలో మోసం జరుగుతున్నా ఎమ్మెల్యే కనీసం స్పందించకపోవడం రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామాలు పక్కనపెట్టి ధాన్యం కొనుగోలును వెంటనే పూర్తి చేయాలని లేనిపక్షంలో మరోసారి ఆందోళన కార్యక్రమాలు చెపడతామని సంజీవరెడ్డి హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు బెజ్జంకి దిలీప్ కుమారు, శివంగారి సతీష్, కందుల శ్రీనివాస్, భూతగడ్డ రాజ్ కుమార్, కాసన గొట్టు విజయ్, రామగిరి అఖిల్,మిట్టపల్లి ప్రవీన్ కుమార్,వెంకట క్రిష్ణ,రాకేష్, వంశీ, పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : శనివారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్ అధ్వర్యంలో ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం బస్టాండ్ లోని ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ఐటీ రంగాన్ని దేశంలోనే నెంబర్ వన్ చేస్తూ రోజుకి 20 గంటలకు ప్రజలకు సేవలందిస్తూ ప్రజా నేతగా, తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో పేరుపొందిన నేతగా శ్రీధర్ బాబు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్,యువజన కాంగ్రెస్ నాయకులు కోల అనిల్ యాదవ్,యువజన కాంగ్రెస్ పెద్దపల్లి మండల ఉపాధ్యక్షులు అరగొండ రాజ్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద శంకర్,బొద్దుపల్లి అశోక్,కీర్తి రాజయ్య,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిటవేన వినోద్ యాదవ్,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గడ్డం సాయి,కీర్తి హరీష్, మద్దుల ప్రశాంత్,కనుకుంట్ల సదానందం,కరుపాకల రవి,వెంకటేష్,గుర్రాల రాజు,సిరిసిల్ల శంకర్, చిటవేన మోహన్,కాంగ్రెస్ నాయకులు బండి మల్లేష్, యాదవ్,రవితేజ,కొయ్యడ నాగరాజు,చింతల కుమార్,సారంగం, శివ గౌడ్,రమేష్, లోకేష్ ,రాజ్ కుమార్,అజయ్,రంజిత్,ప్రశాంత్,శ్రవణ్లు పాల్గొన్నారు.



ముత్తారం : రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య ఆధ్వర్యంలో జరిగాయి.శనివారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో అడవి శ్రీరాంపూర్ గ్రామ శివారులోని కోయ చెరువు వద్ద శనివారం ఉపాధి హామీ కూలీలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య ఆధ్వర్యంలో శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్ మోహన్ రావు,స్థానిక సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్ తో పాటు హాజరై ఉపాధి హామీ కూలీల సమక్షంలో నాయకులు మంత్రి జన్మదిన కేక్ కట్ చేసి,కూలీలకు స్వీట్లను పంపిణీ చేసిన అనంతరంఎండ తీవ్రత అధికంగా ఉన్నందున దాదాపు 500 మంది ఉపాధి హామీ కూలీలకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.ఈ సందర్భంగా మద్దెల రాజయ్య మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## పెళ్లి చేసుకుంటానని మోసం.. గర్భవతిని చేసిన బావ..

(మొదటి పేజీ తరువాయి)

తల్లి అన్నీ తానై పిల్లల్ని సాదుకుంటూ వస్తుంది. ఈ మేరకు వీరి రెండో కుమార్తె శ్రీదేవిని అదే గ్రామానికి చెందిన బాదవత్ సాయిరాంకు ఇచ్చి 2021లో వివాహం జరిపించారు. వీరికి ముగ్గురు మగ పిల్లలు కలిగారు. అయితే తనకు ఆడ పిల్లలు లేరనే నేపంతో సాయిరాం తన భార్య చెల్లెలు రమావత్ నీలపై గత మూడేళ్లుగా కన్నేశాడు. ఆమెను బెదిరింపులకు గురి చేస్తూ, పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి లోబర్చుకున్నాడు. సాయిరాం చేతిలో మోసపోయిన నీల ప్రస్తుతం మూడు నెలల గర్భిణీ. విషయం తెలుసుకున్న బాధితురాలు తనను పెళ్లి చేసుకోవాలని వేడుకోగా సాయిరాం నిరాకరించాడు. గతంలోనూ ఫిర్యాదు చేసినా తీరు మారలేదు. ఈ సమస్యపై శుక్రవారం గ్రామంలో పంచాయతీ నిర్వహించాలని నిర్ణయించారు. అయితే నిందితుడు సాయిరాం పంచాయతీకి రాకుండా తప్పించుకోవడంతో విసిగిపోయిన బాధితురాలు నీల తన తల్లితో కలిసి సాయిరాం ఇంటి ముందు బైఠాయించి నిరసనకు దిగింది. తమకు న్యాయం జరిగే వరకు కదిలేది లేదని భీష్మించుకు కూర్చుంది. ఈ క్రమంలో సాయిరాం కుటుంబ సభ్యులు బాధితురాలిపై దాడికి పాల్పడటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. న్యాయం కోరడానికి వెళ్తే తమపైనే భౌతిక దాడికి దిగడంతో, బాధితురాలు ఆమె కుటుంబ సభ్యులు తిరిగి ఎడపల్లి పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. తనను నమ్మించి గర్భవతిని చేసిన సాయిరాంపై కఠిన చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని నీల కన్నీటి పర్యంతమవుతోంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉన్నత చదువులు అభ్యసించాలి

(మొదటి పేజీ తరువాయి)

రంగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు షేర్ చేయవద్దని తెలిపారు. పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని, బెల్లం, ఖర్జూర, కోడిగుడ్లు, కూరగాయలు తినాలని సూచించారు. ప్రోటీన్, విటమిన్స్ ఎక్కువ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు డ్రాప్ ఔట్ కావద్దని, ఉన్నత విద్యాభ్యాసం చేయాలని సూచించారు. స్నేహ సంఘాల విద్యార్థులు ఆరోగ్య, ఆర్థిక, తమకు వచ్చే సమస్యలపై చర్చించాలని తెలిపారు. ఆర్థిక విషయాలపై అవగాహన పొందాలని, బ్యాంక్ అకౌంట్ తీయడం, ఆర్థిక నిర్వహణపై నేర్చుకోవాలని సూచించారు. స్నేహ సభ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

### షి టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

మహిళలు, యువతులు, బాలికలు షి టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ మహేష్ బి గితే పిలుపు నిచ్చారు. స్కూల్, కాలేజ్, పని చేసే చోట మహిళలు, విద్యార్థినులు ఏమైనా ఇబ్బందులు ఎదురుకుంటే షి టీమ్ నంబర్ 87126 56425 నంబర్లో సంప్రదించాలని సూచించారు. భరోసా కేంద్రం ద్వారా లీగల్, వైద్య సహాయం, మానసిక కౌన్సెలింగ్ సేవలు అందిస్తారని తెలిపారు. సోషల్ మీడియా ఖాతాలు పబ్లిక్ కాకుండా .. ప్రైవేట్ గా పెట్టుకుని వినియోగించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, జిల్లా వైద్యాధికారి రజిత, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి బాల్య వివాహాల రహిత జిల్లాగా ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

బలవంతంగా తీసుకువచ్చే మార్పులు ఎక్కువ కాలం నిలవవని పేర్కొన్నారు. మాక్ పార్లమెంట్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించాలని సూచించారు.పెద్దపల్లి జిల్లాలోని అన్ని మహిళా సంఘాలలో చదువు రాని మహిళలను ఉల్లాస్ కార్యక్రమం కింద నమోదు చేసి, 5 వేల మంది వాలంటీర్ల సహకారంతో అక్షరాస్యత బోధించడం జరిగిందన్నారు. మార్చి నెలలో నిర్వహించిన పరీక్షలకు 34,620 మంది మహిళలు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు. రాబోయే జూలై నెలలో మిగిలిన 35 వేల మంది మహిళలకు కూడా పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, వాలంటీర్లు, మహిళా సంఘాల సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం పెద్దపల్లి జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, 14 మండలాల పరిధిలోని 263 గ్రామ పంచాయతీలలో ఎక్కడా బాల్య వివాహాలు జరగడం లేదని ధృవీకరిస్తూ పెద్దపల్లి జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా ప్రకటించారు.

# కొత్త బ్రిడ్జి పిల్లర్ పక్కన భారీ గుంతలు

### కుంగిపోయే ప్రమాదంలో మినీ వంతెన



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మల్లన్న దేవాలయం మీదుగా పోతారం గ్రామ శివారులో ఉన్న పెద్ద చెరువు వరకు ఇటీవలే నూతనంగా ఒక బ్రిడ్జిని నిర్మించారు.అయితే,ఈ బ్రిడ్జి పిల్లర్ పక్కనే కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఒక భారీ గుంతను తవ్వారు.రానున్నది వర్షాకాలం కావడంతో ఈ గుంత కారణంగా బ్రిడ్జి పిల్లర్ కుంగిపోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.వరద నీరు వచ్చి చేరితే పిల్లర్ పునాదులు బలహీనపడి,వంతెన కూలిపోయే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.ఇదే జరిగితే ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి.భారీ ప్రమాదాలు జరిగే ముప్పు కూడా ఉంది.కాబట్టి, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి,ఆ గుంతను పూడ్చివేసి బ్రిడ్జి పిల్లర్‌కు ఎలాంటి నష్టం జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, గ్రామస్థులు కోరుతున్నారు. అలాగే వంతెనను ప్రమాదంలోకి నెట్టిన గుర్తు తెలియని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఇరు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రైతులు, కార్మికులకు మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డుకు వచ్చిన రైతులు, హమాలీలు, కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ ప్రజాదరణ పొందిన మంత్రి శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని రైతులు, కార్మికులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి నవీన్,సింగిల్ విండో డైరెక్టర్ చర్లపల్లి హనుమాన్లు, సన్న సునీల్, సాయి తేజ,శంకర్, సంతోష్,ఐలమ్మతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** కోరుట్ల నియోజకవర్గ టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.అధ్యక్షులు ముత్యం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్,దాసరి మోహన్, పిట్టల వెంకటేష్, కనుక దినేష్,బాస సాయన్న,లక్ష్మ ణ్, సాగర్ ,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

### మున్సిపల్ చైర్‌పర్సన్ వాణి శ్రీనివాస్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించడం తో పాటు విద్య నేర్పే అంశంపై పై దృష్టి సారిస్తున్నట్లు జగిత్యాల మునిసిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా ఉత్సవాల ముగింపు సందర్భంగా శనివారం అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారుల నమోదు కొరకు అమ్మ మాట అంగన్ వాడీ బాట ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ లో భాగముగా ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.అనంతరం ఖిల్లా గడ్డ కమ్యూనిటీ హాల్ యందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా 100% పిల్లల నమోదు చేపట్టాలని, కేంద్రాల పరిశుభ్రత పాటించాలని, మన అంగన్‌వాడీలు ప్రైవేట్ స్కూళ్లకు ఏమాత్రం తీసిపోవని, తల్లులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈరోజు అంగాన్ వాడి సెంటర్లో చేరిన చిన్నారులకు విద్య ఆరంబ్ సర్టిఫికెట్స్ అందించి అభినందించడం జరిగినది. కార్యక్రమములో వైస్ చైర్ పర్సన్ జీనత్ పర్వీన్ మునిరొద్దీన్,కౌన్సిలర్లు అయూబ్ ఖాన్,కమలుద్దిన్,దుమాల రాజ్ కుమార్, ICDS CDPO జయప్రద,ACDPO రాజశ్రీ, సూపర్‌వైజర్లు మమత,కవిత,స్వరూప రాణి,అంగన్వాడీ టీచర్లు, ప్రజలు పాల్గొన్నారు.




# అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట - అంగన్వాడి బాట

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు మెరుగైన విద్య అందిస్తున్నామని సిడిపిఓ వీరలక్ష్మి అన్నారు .శనివారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంల్లోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల నమోదు కొరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు .ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో మహిళా వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్,అంగన్వాడి టీచర్లు, బాల బాలికలు,గర్భిణీలు తల్లులు గ్రామ మహిళలతో సిడిపిఓ వీరలక్ష్మి అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ర్యాలీని ప్రారంభించారు.అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు విద్యతో పాటు ఆటలు ,పాటలతో రకరకాల వస్తువులతో పిల్లలు నేర్చుకునేలా ఏర్పాట్లు చేశామని చదవడం రాయడానికి కావలసిన నైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, పోషకాహారం ఆరోగ్య సేవలు కూడా అందుతాయని తల్లిదండ్రులకు వివరించారు.రెండున్నరేళ్ళు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీలో చేర్పించాలని సూచించారు.ఆటలు పాటలు సృజనాత్మక కార్యక్రమాల ద్వారా పిల్లలకు నాణ్యమైన ప్రీ స్కూల్ విద్య అందిస్తున్నామని తెలిపారు . ప్రైవేటు పాఠశాలలపై మోజు తగ్గించి మూడు నుంచి 6 ఏళ్ల పిల్లలను అంగన్వాడీకే పంపాలని కోరారు .అంగన్వాడీలో చేరే పిల్లలకు విద్యారంభ దశ ధ్రువపత్రాలను అందజేశారు.అంగన్వాడీలో చదువు సమగ్ర అభివృద్ధికి నెలవని అన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మి ,ఐసిడిఎస్ సూపర్వైజర్ జానకి,అంగన్వాడి టీచర్లు హరిప్రియ ,ఉమారాణి,అనంత లక్ష్మి ,విజయ ,పద్మ,జమున,రాణి,ఆయాలు చిన్నారులు,తల్లులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్‌లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని అనన్య

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్ సెషన్‌లో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్ )కు చెందిన విద్యార్థిని కళ్లెం అనన్య ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుందని ప్రిన్సిపల్ సుంకర రవి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాక్ పార్లమెంట్‌లో తన ప్రతిభ నాయకత్వ లక్షణాలు విశ్లేషణాత్మక నైపుణ్యాలను ప్రదర్శించిన అనన్య జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి లో జరిగే పోటీలకు ఎంపిక కావడం విశేషం అని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని అనన్యను ఆమెకు మార్గదర్శకత్వం వహించిన గైడ్ టీచర్ అమనగంటి సతీష్ కుమార్ (పీజీటీ – కామర్స్) ను పాఠశాల ప్రిన్సిపల్ సుంకరి రవి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.




# అమ్మ మాట అంగన్వాడీ బాట

**ప్రజాపక్షం/కొడిమ్యాల :** మండలంలోని తిరుమలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పోతారం గ్రామ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమ్మ మాట,అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుమలాపూర్ గ్రామ ఉపసర్పంచ్ ప్రశాంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ తీయడం జరిగింది. తర్వాత హాజరైన తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని అందుకు పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా అంగన్వాడికి పంపించాలని,అంగన్వాడీలో లభించే పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాల ద్వారా పిల్లలలో మెదడు అభివృద్ధి చెందడం జరుగుతుంది.అంగన్వాడి పిల్లలకి నిర్వహించే రోజువారి కార్యక్రమాలు మేధావులతో పొందుపరిచిన వర్క్ బుక్ ల ద్వారా సిలబస్ కార్యక్రమాలు ఉన్నాయి. కాబట్టి పిల్లలకి బాగుంటుందని వాళ్ల మీద వికాస భాషా వికాసం సృజనాత్మకత లో అభివృద్ధి చెందడం జరుగుతుందని సూచించడం జరిగింది.

# కాంగ్రెస్ నాయకుని కుటుంబానికి బిఆర్ఎస్ నేత హరీష్ రెడ్డి ఆర్థిక సహాయం

### కుటుంబానికి భరోసా కల్పించిన బీఆర్ఎస్ నేతలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రామగుండం కార్పొరేషన్ 57వ డివిజన్ గోదావరిఖని తిలక్ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గులాబ్ ముస్తఫా(అబ్బు) ఇటీవల గుండె పోటు తో మరణించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి శనివారం పార్టీ నాయకులతో కలిసి గులాం ముస్తఫా ఇంటికి వెళ్లారు. కుటుంబాన్ని కలిసి సానుభూతి ప్రకటించారు. వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలని అన్నారు. ఇదే క్రమంలో ఆ కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని సూచించారు. ఫౌండేషన్ తరపున తన వంతుగా చేయూతను అందించినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జహీద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, బూరుగు వంశీకృష్ణ, చొప్పరి శ్రీనివాస్,పర్ష స్వాతి, రాజకుమార్, కడర్ల శ్రీధర్,టాటా మ్యాజిక్ సది, సార్ల ఉదయ్, కొండ సురేష్,జక్కుల ప్రేమ్ కుమార్, రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ఇంజనీర్ రాందాస్ కు ఘన సన్మానం

### పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఏఐటియుసి నాయకులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో పిట్ ఇంజనీర్ గా విధులు నిర్వహించిన శ్రీ రాందాస్ శనివారం పదవీ విరమణ పొందిన సందర్భంగా, గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో గని పై ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను రాందాస్ దంపతులకు పూల బొకే అందించి,శాలువా కప్పి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. రాందాస్ గారి దంపతుల శేష జీవితం ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గని అధికారులతో పాటు ఏఐటియుసి నాయకులు సిద్ధమల్ల రాజు, నాయిని శంకర్, గొడిశల నరేష్, జాన్ కెనడీ, జక్కుల శ్రీనివాస్,పర్లపెల్లి రామస్వామి పాల్గొని రాందాస్ సేవలను కొనియాడుతూ పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన ట్రాక్టర్ ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అలుగం సారయ్య నూతనంగా కొనుగోలు చేసిన జాన్ డీర్ ట్రాక్టర్‌ను శనివారంకాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం, మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్ మోహన్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు కోల విజయ్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై ఈ నూతన వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.సారయ్య నూతనంగా కొనుగోలు చేసిన ట్రాక్టర్ ఆయనకు వ్యవసాయ రంగంలో మరింత కలిసిరావాలని, ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు,కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# పుష్కలంగా ఇసుక దందా.. పట్టింపు లేని అధికారులు



ప్రజాపక్షం /మల్లాపూర్ : ఇసుక అక్రమ దందాకు పాల్పడితే కొరడా గులిపించాల్సిన అధికారులే వత్తాసు పలుకుతుండడంతో మండల వ్యాప్తంగా ఇసుక అక్రమ దందా పుష్కలంగా సాగుతుంది. మండలంలోని పాత దామరాజ్ పల్లి, కొత్తదామరాజ్ పల్లి సంగెం శ్రీరాంపూర్, సాతారం వాల్గొండా గ్రామాల నుండి నిత్యం వందలాది సంఖ్యల ట్రాక్టర్లలో ఇసుక అక్రమంగా తరలి వెళ్తున్న అధికారులు మాత్రం చూచి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. పట్టించుకోకుండా వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

## విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడిగా రమేష్



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లోని శ్రీ కల్యాణ రామ చంద్ర స్వామి దేవస్థానం ఆవరణలో శనివారం విశ్వహిందు పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియామక కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులుగా ఎనగందుల రమేష్,ను నియమించారు. దేశం, ధర్మం కోసం పోరాడుతనని తెలిపారు.ప్రకాండ అధ్యక్షులు సొతాల్ల లక్ష్మణ్ ,మండల ప్రధాన కార్యదర్శి గంగాధర మధుసూదన్,గోరక్ష మండల అధ్యక్షులు జంగిలి సత్యం,విహెచ్పి సీనియర్ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## ఐఐఐటీకి ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

ప్రజాపక్షం/ మల్లాపూర్ : మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాలలో విద్యనిభ్యసించిన ముగ్గురు విద్యార్థులు బాసరలోని రాజీవ్ గాంధీ ఐఐఐటి యూనివర్సిటీకి ఎంపికైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ భూమేష్ శనివారం తెలిపారు.పాఠశాలలో విద్యనభ్యసించిన బొక్కల చరణ్య, బద్దం మనస్విని,చాట్ల రాఘవి లు శనివారం వెలువడిన ఫలితాల్లో అర్హత సాధించారు. మెరుగైన ఉత్తీర్ణత సాధించి బాసర ఐఐఐటీకి ఎంపిక కావడం ఎంతో సంతోషదాయకమని, విద్యార్థుల కృషి పట్టుదల అంకితభావానికి విజయం కారణమని భవిష్యత్తులో మరాణించాలని విద్యార్థులను అభినందించారు.







# మత విద్వేషాలు సృష్టించిన హిందూద్రోహులపై చర్యలు



ప్రజాపక్షం/ కోరుట్ల : భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం బక్రీద్ రోజున కొందరు హిందు వ్యతిరేకులు గోమాత కాళేబరాలు జాతీయ రహదారిపై ఉన్న లక్ష్మీ నారాయణ స్వామి దగ్గర పడవేయడం జరిగింది.కోరుట్ల బీజేపీ పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ నారాయణ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తిరుమల వాసు,జిల్లా నాయకులు సుదవేని మహేష్, బీజేవైఎం నాయకులు కళల సాయి చందు,మైనార్టీ నాయకులు షోయేబ్ అక్మల్ లు మాట్లాడుతూ శాంతి యుతంగా ఉన్న కోరుట్ల పట్టణంలో మత విద్వేషాలు సృష్టించడం కోసం హిందువుల మనోభావాలను దెబ్బతీయడం కోసం కొందరు హిందు ద్రోహులు ఇలాంటి పని చేశారని వారిని వెంటనే శిక్షించాలని దిని వెనుక ఉన్నవారిపై సమగ్ర విచారణ జరిపి బద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఈ సంఘటన పై హిందు సంఘాలు బీజేపీ తప్ప కాంగ్రెస్ కానీ BRS కానీ స్పందించక పోవడం శోచనీయం అని హిందువుల ఓట్లు తప్ప హిందువుల సమస్యలు పట్టవా అని విమర్శించారు. ఇక ముందట ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని పత్రిక సమావేశం అనంతరం కోరుట్ల పోలీస్ స్టేషన్లో లిఖిత పూర్వకంగా SI కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పట్టణ ప్రధాన కార్యదర్శిలు చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్ ,మ్యాకాల గణేష్,మడవేని నరేష్,తులసి కృష్ణ ,గిన్నెల శ్రీకాంత్, బెక్కం అశోక్, మైదం సత్యనారాయణ,రాధారపు సత్యనారాయణ,ఉప్పులూటీ రాఘవులు ,ఓం ప్రకాష్ ,తల్లపెల్లి శ్రీనివాస్, మామిడి మల్లేష్ రెడ్డి ,ధమ్మా సంతోష్ ,కమటం శ్రీను, తైదల ప్రశాంత్ ,చిట్యాల రాజేందర్, దామ శ్రవణ్ ,నారవేని విజయ్ ,బాల్క ప్రేమసాగర్ పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి సహకరిస్తాం

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ దిలీప్



ప్రజాపక్షం / జమ్మికుంట : మహిళల ఆర్థికాభివృద్ధికి సహకరిస్తామని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉమెన్స్ వీక్ కార్యక్రమం శనివారం జమ్మికుంట పట్టణ సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్తో పాటు కమీషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మెప్మా ఇంచార్జీ టి.ఎం.సి మల్లీశ్వరీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సమాఖ్యలు, ఉత్తమ సంఘాలకు పురస్కారం అందించారు. కొత్త సంఘం ఫార్మెషన్, లోన్మేళా కార్యక్రమం నిర్వహించగా 16 స ఘాలకు సంబంధించిన 1 కోటి 95 లక్షల జంబో చెక్ అందజేశారు. రానున్న రోజుల్లో మహిళా సంఘాల సభ్యులు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా సహకరిస్తామని పేర్కొన్నారు. అనంతరం సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి ఆర్ఎం మదర్, మేనేజర్ రాజేందర్, కౌన్సిలర్లు కొలుగూరి సురేష్, మంచు రమాదేవి, చందా రాజు, ఫిరోజ్, పాతకాల మౌనిక, స్వర్ణలత మంద రాధ, ఎగిత సుజాత, దిడ్డి కోమల, సిఎల్ ఆర్పిలు జ్యోతి, మంజుల, పట్టణ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కవిత, గీత, స్వర్ణరేఖ, టిఎల్ఎఫ్ ఆర్పిలు, ఓబీలు, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పొగాకు ప్రాణాలు తీసే విషం

మెడికవర్లో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ : పొగాకు వాడకం కేవలం ఒక చెడు అలవాటు మాత్రమే కాదని అది నెమ్మదిగా మనిషి ఆరోగ్యాన్ని కబళించే ప్రమాదకర విషమని వైద్యులు హెచ్చరించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో నిర్వహించిన అవగాహన సదస్సులో వైద్యులు పొగాకు, బీడీ, గుట్కా, తంబాకు వాడకం వల్ల కలిగే తీవ్ర ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్డియాలజిస్టు డా.అనీష్ పబ్బ, జనరల్ ఫిజిషియన్లు డా.నాగరాజు, డా.లోకేష్ లు మాట్లాడుతూ పొగాకు వినియోగం నేరుగా గుండె ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. బీడీ, సిగరెట్ , గుట్కా వంటి అలవాట్లు రక్తనాళాలను దెబ్బతీసి గుండెపోటు, అధిక రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తాయని వివరించారు. కొంతమంది ఒత్తిడి తగ్గించుకోవడానికి లేదా సరదాకు పొగ తాగడం ప్రారంభిస్తారని కానీ అదే తర్వాత ప్రాణాంతకర అలవాటుగా మారుతుందని పేర్కొన్నారు. నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడుతున్న వారిలో అధిక శాతం మంది పొగాకు వినియోగం చేసేవారని తెలిపారు. యువతను లక్ష్యంగా చేసుకొని ఆకర్షణీయ ప్రచారాలు ప్రస్తుతం పొగాకు కంపెనీలు నిర్వహించడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. పొగ తాగే వ్యక్తి వల్ల వారి కుటుంబంపై తీవ్రంగా నష్టపోతుందని పొగాకు వినియోగం వల్ల మహిళలు, పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు పరోక్షంగా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని అన్నారు. బీడీ కార్మికులు కూడా అధిక సంఖ్యలో క్యాన్సర్, ఊపిరి తిత్తుల వ్యాధుల బారిన పడుతున్న పరిస్థితి బాధాకారమని పేర్కొన్నారు.

# కరీంనగర్ డిఆర్వోగా స్వామి బాధ్యతల స్వీకరణ

ప్రజాపక్షం/కరీంనగర్ : కరీంనగర్ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)గా జే స్వామి శనివారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్లోని తన కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలో తహసీల్దార్గా విధులు నిర్వహిస్తున్న జే స్వామికి ప్రభుత్వం ఇటీవల పదోన్నతి కల్పించింది. ఈ మేరకు కరీంనగర్ జిల్లా డీఆర్వోగా నియమితులైన ఆయన శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. జిల్లా అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించేదుకు సమన్వయంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నూతన డీఆర్వోను కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు కలిసి అభినందించారు.



# వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/మల్లాపూర్ : మండలం లోని వేంపల్లి గ్రామానికి చెందిన లస్మయ్య అనే వ్యక్తి అనారోగ్యానికి గురి కాగా వైద్య ఖర్చుల కోసం మాజీ సర్పంచ్ బిట్ల సరోజన ఆర్థిక సహాయం అందించారు. లస్మయ్య హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తుండగా పక్షవాతం బారిన పడగ వైద్య పరీక్షల నిమిత్తం తమ వంతు సాయంగా 5000 నగదును బాధుతునికి శనివారం అందించి ఉదారతను చాటుకున్నారు. బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కల్లెడ గంగాధర్, నాయకులు దానవేణి రాజశేఖర్, మ్యాకల శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

# పెరిక సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో పెరిక సంక్షేమ సంఘం సమావేశం శనివారం జరిగింది.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.సంఘ పెద్దమనుషులుగా గుమ్మల గంగన్న, గుడ రమేష్ లు,గ్రామ అభివృద్ధి కమిటీ కి అంకతి రాజలింగం, దేవలయకమిటీ కి బుర్ర ముత్యం,రైటర్ గా చింతం రాజేష్, దైవశెట్టీ గా కోట వెంకట స్వామి లను ఎన్నుకున్నారు.అనంతరం గత పెద్దమనుషులుగా ఉన్న కుంచాల రాజన్న ను నూతన బాడీ శాలువలతో సన్మానించి ఆయాన సేవలను కొనియాడారు.

# లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకున్న ఇంచార్జీ జిల్లా జడ్జి

ప్రజా పక్షం/బీర్పూర్ : జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రం లోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వామివారిని దర్శించుకున్నా జిల్లా ఇంఛార్జి జడ్జి సునీత మహేందర్ రెడ్డి, జగిత్యాల జిల్లా పిడిఎమ్ కోర్టు జడ్జి లావణ్య శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అర్చకులు వొద్దిపర్తి సంతోష్ చార్యులు, వొద్దిపర్తి చిన్న సంతోష్ చార్యులు ,వొద్దిపర్తి మధుకుమార్ చార్యులు, పూర్ణా కుంభం తో స్వాగతం పలుకుతూ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆలయ చైర్మన్ బీర్నేని శ్రీనివాస్,కమిటీ సభ్యులు భీమనాతి లవన్ కుమార్ ,బీరుపూర్ ఏసై సబ్బని రాజు ,దేవస్థానం సిబ్బంది ,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం / జన్నారం :జన్నారం మండలం లోని ధర్మారం గ్రామానికి చెందిన నెమలి కొండ ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె చిన్నారి పాప భవిష్యత్తుకు అండగా గల్ఫ్ స్వచ్ఛంద సేవా ఫౌండేషన్ ధర్మారం నిలిచింది. ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్థులు, దాతల సహకారంతో ఆర్థిక సేకరణ చేపట్టారు. తల్లిని కోల్పోయిన చిన్నారి భవిష్యత్తు భరోసాగా ఉండాలనే ఉద్దేశంతో గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, ఉద్యోగులు, దాతలు సేవా భావంతో ముందుకు వచ్చి తమ వంతు సహాయాన్ని అందించారు. సేకరించిన నిధుల్లో భాగంగా చిన్నారి పేరుపై సుకన్య సమృద్ధి యోజన పథకంలో రూ.29 వేల డిపాజిట్ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు శనివారం కమిటీ సభ్యుల సమక్షంలో కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మగ్గిడి తిరుపతి, కట్కూరి లచ్చన్న, గుమ్ముల లింగేశ్వర్, చిట్యాల శేఖర్, తడ్కపెల్లి తిరుపతి, చిట్యాల శ్రీనివాస్, తడ్కపెల్లి రాములు, అసది గంగాధర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు అధ్యాపకుల హర్షం

ప్రజాపక్షం / జన్నారం : ద్వితీయ సంవత్సరంలో చదివిన విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ ఉత్తమ ర్యాంకులు సాధించడంపై జన్నారం కళాశాల అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. విజిత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలను సాధించాలని, విద్యార్థుల విజయంలో అధ్యాపకుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కళాశాలలో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. బాపూరావు, ఎం. సాయి కుమార్, ఎం. రవీందర్, ఎన్. నాగేశ్వరావు, సీహెచ్. మోహన్, సీహెచ్. శశికళ, అల్లం దేవేందర్, దుర్గం స్వరూప, బర్ల కరుణాకర్, మైస కుమారస్వామి, శివరాం, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోల్డ్ అప్రైజర్ రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



ప్రజాపక్షం / జన్నారం: తెలంగాణ సహకార టిడిసిసి బ్యాంకు గోల్డ్ అప్రైజర్ స్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీరాముల గంగాధర్‌ను జన్నారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గంగాధర్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయి బాధ్యతలు చేపట్టిన గంగాధర్ నాయకత్వంలో అసోసియేషన్ మరిన్ని విజయాలు సాధించాలని సంఘం నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రవి, కార్యదర్శి లక్ష్మి నర్సయ్య, వీరచారి, సూర్యం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎరువులు, విత్తనాల దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు



ప్రజాపక్షం / హాజీపూర్ : రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడమే లక్ష్యంగా హాజీపూర్ మండలంలో శనివారం మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా పడ్తన్ పల్లి పిఎసిఎస్, కొముర్రెల్లి మల్లికార్జున ఎరువుల దుకాణాలను అధికారులు తనిఖీ చేశారు. పత్తి విత్తనాల స్టాక్ రిజిస్టర్లు, విక్రయాల బిల్లులు, లాట్ నంబర్లు, ధరల పట్టికలు, లైసెన్స్ వివరాలను పరిశీలించారు. వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రతి విక్రయానికి రైతులకు బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. ప్రస్తుత సీజన్‌లో రైతులు ప్రభుత్వం గుర్తించిన సన్న రకాల వరినే సాగు చేయాలని, డీలర్లు దొడ్డు రకాల విత్తనాలను విక్రయించవద్దని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల ఎ డిఎ క్రిష్ణ, హాజీపూర్ తహసీల్దార్ పుష్పలత, మండల వ్యవసాయ అధికారి క్రిష్ణ, పోలీసు అధికారి తిరుపతి పాల్గొన్నారు.

## ఎఐటియుసిపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి



ప్రజాపక్షం / రెబ్బన : గోలేటి సి.ఇ.ఆర్ క్లబ్‌లో అవకతవకలు జరుగుతున్నాయంటూ హెచ్ఎంఎస్ గోలేటి వైస్ ప్రెసిడెంట్ పతేమ్ రాజబాబు చేసిన ఆరోపణలను ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు గోలేటి సిఇఆర్ క్లబ్ సంయుక్త కార్యదర్శి బి. జగ్గయ్య, కోశాధికారి దిలీప్ ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నిరాధారమైన ఆరోపణలతో బదనాం చేయడం హెచ్ఎంఎస్ నాయకులకు అలవాటుగా మారిందని, దమ్ముంటే తమపై చేసిన ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరారు. శుభకార్యాలకు క్లబ్బును వినియోగించుకునే వారి నుండి వచ్చే మొత్తాన్ని పూర్తిగా బ్యాంకులో జమ చేసిన తర్వాతనే రశీదులు ఇస్తున్నామని పారదర్శకతను వివరించారు. ఎవరి దగ్గరైనా డబ్బులు తీసుకోకుండా ఉచితంగా క్లబ్ ఇచ్చినట్లు ఆధారాలు ఉంటే నిరూపించాలని, బహిరంగ విచారణకు సిద్ధమని స్పష్టం చేశారు. జీఎం లేదా గౌరవ కార్యదర్శి ముందస్తు అనుమతి పత్రం తీసుకొని వస్తేనే ఉచితంగా క్లబ్ కేటాయించడం జరుగుతుందన్నారు. గోలేటి టెంపుల్ కమిటీకి సంబంధించిన ఒక్క రూపాయి కూడా యూనియన్ తీసుకోలేదని, పైగా యూనియన్ డబ్బుల నుండి పదివేల రూపాయలను గుడికి చందాగా ఇచ్చామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో అంబలి పంపిణీ



ప్రజాపక్షం / కాసిపేట : ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు, హమాలీలు, కూలీల ఆరోగ్య పరిరక్షణ కోసం బెల్లంపల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఆధ్వర్యంలో శనివారం మల్కాపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా రైతులు, హమాలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి కొంత ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చైర్మన్ బెల్లంపల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఎంబడి కిషన్, సిఇఒ కుమార్, మాజీ ఎంపిటిసి తిరుపతి తెలిపారు. అంబలి శరీరానికి చల్లదనాన్ని అందించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మండుతున్న ఎండల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమంతు, కమలాకర్ రావు, సాయి కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారులు, డైరెక్టర్లు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## పెంచికలపేట మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు




ప్రజాపక్షం / పెంచికలపేట్ : పెంచికలపేట మండలంలోని పలు గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. మండలంలోని 12 గ్రామపంచాయతీల పరిధిలో సమయపాలన లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు సాగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని ప్రతి వాడలో ఎప్పుడైనా మద్యం లభిస్తుండటంతో యువత వ్యసనాలకు గురవుతున్నారు. మద్యం మత్తులో కొందరు గొడవలకు దిగుతుండటంతో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారు. అక్రమ మద్యం విక్రయాల వల్ల గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. బెల్ట్ షాపుల నిర్వహణపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన కరువైందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్, పోలీసు అధికారులు స్పందించి అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## జాతీయ రిఫరీకి సన్మానం



ప్రజాపక్షం/ముప్కాల్ : ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో భూపాపల్లి జిల్లాకు చెందిన జాతీయ కబడ్డీ రిఫరీ శ్రవణ్ యాదవ్‌ను నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించి శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. శ్రవణ్ యాదవ్ రాష్ట్ర, జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో న్యాయనిర్ణేతగా సేవలందిస్తూ విశేష గుర్తింపు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.గంగాధర్‌రెడ్డి, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ ఎన్.అంజయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రాజ్‌కుమార్, ముప్కాల్ కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మోతె గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ముస్కు శ్రీనివాస్, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ కబడ్డీ కోచ్ సాయిలు పాల్గొన్నారు. అలాగే సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు రాకేష్‌తో పాటు అకాడమీకి చెందిన క్రీడాకారులు, కబడ్డీ అభిమానులు తదితరులు హాజరై శ్రవణ్ యాదవ్‌కు అభినందనలు తెలిపారు.

## క్యాతనపల్లి కౌన్సిల్ ఎజెండాకు ఏకగ్రీవ ఆమోదం



ప్రజాపక్షం / క్యాతనపల్లి : క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రవేశపెట్టిన నాలుగు అంశాలతో కూడిన ఎజెండాను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశం ప్రారంభంలో నాలుగు అంశాలతో కూడిన ఎజెండాను రెవెన్యూ అధికారి కౌన్సిల్ సభ్యులందరికీ చదివి వివరించారు. అనంతరం సభ్యుల ఆమోదంతో ఈ అంశాలను తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి, కమిషనర్ మారుతి ప్రసాద్, వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత, రెవెన్యూ అధికారి సతీష్, డిఇ సుమతి, ఎంఎఇ ఆశ్రిత్, టిఎంసి శ్రీధర్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పులిహోర ప్యాకెట్ల పంపిణీ



ప్రజాపక్షం / వాంకిడి : వాంకిడి మండలంలోని సరండి గ్రామపంచాయతీలో మండుతున్న ఎండల మధ్య ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. పని ప్రదేశంలో కూలీల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. కూలీలకు ఎండల ప్రభావం నుంచి ఉపశమనం కల్పించేందుకు శీతల పానీయాలను అందజేశారు. ఉపాధి హామీ పథకం కేవలం ఉపాధి కల్పనకే పరిమితం కాకుండా కూలీల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ మొహర్లే బాపూజీ, ఉప సర్పంచ్ గుర్నులే దొడ్డజి, సీనియర్ మేట్ సాగర్, రాజ్‌కుమార్ తెలిపారు. కూలీలు సౌకర్యవంతమైన వాతావరణంలో పని చేయడానికి ఇవి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## కవ్వాల్ వ్యవసాయ విస్తరణ అధికారి బదిలీ

ప్రజాపక్షం / జన్నారం : జన్నారం మండల వ్యవసాయ శాఖలో కవ్వాల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా గత తొమ్మిది సంవత్సరాలుగా సేవలందించిన సయ్యద్ అక్రముల్ల బదిలీ అయ్యారు. సాధారణ బదిలీలలో భాగంగా ఈయన సింగరాయిపేట క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా బదిలీ అవుతూ శనివారం ఉత్తర్వులు అందుకున్నారు. కవ్వాల్ క్లస్టర్ పరిధిలో విధులు నిర్వహించిన కాలంలో రైతులతో సమన్వయం చేసుకుంటూ వ్యవసాయ అభివృద్ధికి కృషి చేశానని, రైతులకు పలు వ్యవసాయ పథకాలు అందేలా సేవలందించానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తనకు సహకరించిన రైతులు, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న సింగరాయిపేట క్లస్టర్‌లో కూడా రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ రంగ అభివృద్ధికి తన వంతు సేవలు కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ పరిధిలోని రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్టాపూర్‌లో సివిల్ రైట్స్‌డే

ప్రజాపక్షం/బాల్కొండ : మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో శనివారం సివిల్ రైట్స డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ వనజ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిన హక్కులపై ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కుల, మత, లింగ వివక్ష లేకుండా అందరికి సమాన హక్కులుంటాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సర్పంచ్ ప్రవీన్ మాట్లాడుతూ పౌర హక్కుల పరిరక్షణకు గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేగాం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



ప్రజాపక్షం / భైంసా : భైంసా మండలంలోని దేగాం గ్రామంలో శనివారం వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండె వైద్య నిపఋలు డాక్టర్ పద్మనాభయ్య మాట్లాడుతూ, వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటే రోగాలు దరిచేరవన్నారు. అనంతరం వైద్యులు, సిబ్బంది ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. శిభిరం నిర్వహించినందుకు గ్రామస్తుల తరపున సర్పంచ్ సీరం సుష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వైద్యులను సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ



ప్రజాపక్షం / బోథ్ : బోథ్ మండలంలోని కౌట గ్రామానికి చెందిన సి.లింగారెడ్డి, రిటైర్డ్ టీచర్ స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనీల్‌జాదవ్ శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇట్టడి రమణ రెడ్డి, చిన్నారెడ్డి, రాంరెడ్డి, సాగర్‌రెడ్డి, గంగాధర్, సోమేశ్, సురేందర్ యాదవ్, ఎలుకరాజు, శంకర్, రాథోడ్ రవీందర్, అల్లకొండ ప్రశాంత్, మెడిచెల్మా ప్రవీణ్, సుధీర్ రెడ్డి, అభిలాశ్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిజి సెట్ స్టేట్ ర్యాంకర్‌కు సన్మానం

ప్రజాపక్షం / భైంసా : కుబీర్ మండలంలోని న్యూ సాంవ్లీ గ్రామానికి చెందిన ఆమెడ గంగాధర్ కుమార్తె ఆమెడ భువన టి.జి.సెట్ లో స్టేట్ ర్యాంక్ సాధించడంతో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శాలువాతో సత్కరించి, అభినందించారు. ఇంటిగ్రేటెడ్ గురుకుల కామన్ ఎంట్రన్స్‌లో ప్రతిభ కనబరిచి, సి.ఓ.యు.లో సీటు సాధించడం శుభపరిణామం అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యా రంగంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యూ సాంవ్లీ సర్పంచ్ గాడేకర్ లక్ష్మణ్, దేగాం సర్పంచ్ సీరం సుష్మారెడ్డి, ముథోల్ నియోజకవర్గ కుమ్మరి సంఘ అధ్యక్షులు దేగాం లింగన్న, నాయకులు గంగాధర్, సునీల్, పిరాజీ, గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌పై విజిలెన్స్ దర్యాప్తు జరపాలి

### కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లకు మాదిక జెఎసి ఫిర్యాదు




ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శకుంతల తీరుపై విజిలెన్స్ దర్యాప్తు జరపాలని, వివాదాస్పదంగా మారిన శాన్వి ఏజెన్సీని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ మాదిగ జెఎసి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లను కలిసి ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్యాల మనోజ్ మాట్లాడుతూ, గతంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల నియామకం కోసం పనిచేసిన దళిత ఏజెన్సీ సాయిరాం పైన పోలీస్ కేసు ఉందని స్వయంగా ప్రిన్సిపాలే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసి దానిని తెలగించారని గుర్తు చేశారు. కానీ, ప్రస్తుతం పనిచేస్తున్న శాన్వీ ఏజెన్సీపైన కూడా పోలీస్ కేసు నమోదు అయినప్పటికీ, ప్రిన్సిపాల్ దానికి వత్తాసు పలుకుతూ సదరు ఏజెన్సీని రద్దు చేయాలని కోరకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు. దళిత ఏజెన్సీలకు ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయం చేస్తూ ప్రిన్సిపాల్ తనకు ఇష్టమున్న ఏజెన్సీలతో లోపాయికారి ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపించారు. విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగి ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్, బ్యాంక్ అకౌంట్ వివరాలపై ధర్యాప్తు జరిపితే అన్ని నిజాలు బయటకు వస్తాయని స్పష్టం చేశారు. ఈ పిర్యాదుపై జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. దీనిపై తక్షణమే విచారణ జరిపి నివేదిక ఆధారంగా ప్రిన్సిపాల్‌పై తగిన చర్యలు తీసుకుంటామని, అలాగే నిబంధనల ప్రకారం శాన్వీ ఏజెన్సీనీ రద్దు చేస్తామని హామీ ఇచ్చినట్లు జెఎసి నాయకులు తెలిపారు.

## నిర్మల్‌లో 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ

### లబ్ధిదారులకు అందజేసిన మున్సిపల్ వైస్ చైర్మెన్ అప్పాల గణేష్



ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభమైంది. నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తి ఆయా వార్డుల్లో ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. పట్టణంలోని 36వ వార్డు బుదావర్‌పేట్, అలాగే 37 వ వార్డు పరిధిలోని మోచి సంఘంలో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమాల్లో వైస్ చైర్మెన్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, వారి ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట వేస్తోందని అందులో భాగంగానే ఈ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా చీరలు అందుకున్న మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సాయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విశ్వనాథ్‌పేట్ కాలనీలో, అలాగే పట్టణంలోని 22వ వార్డు విశ్వనాథ్‌పేట్ కాలనీలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా వైస్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఇమ్రానుల్లా, కోఆప్షన్ సభ్యులు అస్లం, కాలనీ ప్రముఖులు, మహిళలు పాల్గొన్నారు.

## కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు..ఎఇకి గ్రామస్తుల వినతి

### భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు

### వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని ఎఇ హామీ



ప్రజాపక్షం / సోన్ : సోన్ ఐబి నుండి గాంధీనగర్ వెళ్లేతారు రోడ్డుపై 11 కెవి, ఎల్‌టి విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా కిందికి వేలాడుతుండటంతో భారీ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా పాక్‌పట్ల, మాదాపూర్ గ్రామాల రైతులు తాము పండించిన పంటలను మార్కెట్‌కు తరలించే సమయంలో లారీలు ఈ వైర్లకు తగిలే ప్రమాదం పొంచి ఉందని, దీనివల్ల రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ శనివారం గ్రామస్తులు, రైతులు కలిసి సోన్ సబ్ స్టేషన్ అధికారులను ఆశ్రయించారు, అక్కడ ఏఈ అందుబాటులో లేకపోవడంతో, స్థానికంగా ఉన్న సబ్ ఇంజనీర్‌కు సమస్యపై వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఈ విషయమై ఏఈ పోన్ ద్వారా స్పందిస్తూ, సమస్యను పరిశీలించి వారం రోజుల లోపు కిందికి ఉన్న విద్యుత్ తీగలను సరిచేసి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మార గంగారెడ్డి, తోట వెంకట్ నక్కల నవీన్, చిన్నయ్య, సొండి ముత్యం, దేవేందర్, భీముడు, నక్కల ముత్యం, పెద్దోళ్ళ ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె




ప్రజాపక్షం / భైంసా : ఐకెపి ఇందిరా క్రాంతి పథకం, సెర్ప్ పరిధిలో పని చేస్తున్న విఒఎలు తమ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ, విఒఎ కె.కల్పన ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో పాల్గొని భైంసా మండల కేంద్రంలోని చైతన్య మండల సమైక్య ఐకెపి కార్యాలయం సమీపం వద్ద 13 రోజులుగా ఈ నిరవధిక సమ్మె కొనసాగుతున్నది, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం విడుదల చేసిన జిఒ 302/2022, జిఒ 363/2025 ప్రకారం అమలు చేయాల్సిన పలు అంశాలు ఇంకా అమలు చేయలేదని ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముఖ్యంగా విఓఏలకు తగిన వేతనాలు, పదోన్నతులు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నెలకు రూ. 26 వేల వేతనం అమలు చేయాలని, తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్.ఆర్. పాలసీ అమలు చేసి , అర్హులైన విఓఏలను సిసిలుగా పదోన్నతి కల్పించాలని రూ. 20 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని, జీఓ 58ను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఓఏలు ఉపాధ్యక్షులు రాములు, కార్యదర్శి పోచిరాం, కె.లక్ష్మీ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## నీటి సమస్యకు పరిష్కారం



ప్రజాపక్షం/మావలః బేల మండలంలోని సదల్‌పూర్ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.5 లక్షల నిధలతో 900 మీటర్ల పైప్‌లైన్ పనులకు శనివారం భూమి పూజ చేశారు. గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న నీటి సమస్యను గ్రామస్తులు యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవతో డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ స్పందించి ప్రభుత్వం నుండి నిదులు మంజూరు చేయించారు. ఊరి బయట ఉన్న గుడి నుండి గ్రామంలోకి పైప్‌లైన్ ద్వారా నీటిని సరఫరా చేయనున్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన రూపేష్ రెడ్డిని గ్రామస్తులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మార్సుకోల మంగేష్, ఉపసర్పంచ్ మెస్రం సంజయ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రూప్‌రావు, మాజీ జెడ్పీటీసీ రాందాస్ నాక్లే, విలాస్ పటేల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంలు విద్యాభివృద్ధికి రథసారథులు

### ఐటిడిఎ పిఒ మంద మకరందు



ప్రజాపక్షం/ ఉట్నూర్: ప్రధానోపాధ్యాయులు పాఠశాలల విద్యాఅభివృద్ధికి రథసారథులని ఐటిడిఎ పిఒ మంద మకరందు అన్నారు. పీఎంఆర్‌సీ భవనంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహాల అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం పీఓ మాట్లాడుతూ గిరిజన విద్యాభివృద్ధిలో ప్రదానోపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ బడిబాట పోస్టర్‌ను ఆవిష్కరించారు. జూన్ 3 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఐదేళ్లు నిండిన పిల్లలను తప్పనిసరిగా బడిలో చేర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీడీలు రమాదేవి, అంబాజీ, డిప్యూటీ డీఈఓ చందన్, ఏపీఓ బాస్కర్, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో ధాన్యం తరలించాలి

### జిల్లా కలెక్టర్



ప్రజాపక్షం / లోకేశ్వరం : వర్షాకాలం సమీపిస్తున్నందున వారం రోజుల్లో ధాన్యం ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. శనివారం రోజు జిల్లా కలెక్టర్ మండలంలోని సాద్గాం సమీపంలో గల రైస్ మిల్లుతో పాటు నగర్ ప్రాంతంలోని గోదాములను పరిశీలించారు. వర్షాల వల్ల ధాన్యం తడిసిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ధాన్యం నిల్వ చేయడానికి అవసరమైతే అదనపు గోదాములను, రవాణాకోసం లారీలను మకూర్చుకోవాలని అన్నారు. సాద్గాం గ్రామ సమీపంలో రాజశేఖర్ రైస్ మిల్లులోని సిఎంఆర్ వివరాలను రైస్ మిల్లు యజమానిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. వారం రోజుల తర్వాత కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం ఉండకూడదని అధికారులకు పలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్ , పౌరసరఫరాల శాఖాధికారి సుధాకర్, లోకేశ్వరం తహసిల్దార్ సూర్యారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం / లోకేశ్వరం : మన్మద్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, సర్పంచ్ లలిత భోజన్న ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మెన్ మరియు సర్పంచ్ మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల్లోని జొన్న పంటను విక్రయించుకోవాలని మరిన్నీ సూచనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ గన్ను నర్సారెడ్డి, ఏఓ మాజీ సర్పంచ్‌లు, శేఖర్‌రెడ్డి, శంకర్‌గౌడ్, విడిసి ప్రెసిడెంట్ రాజలింగం, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కు అందజేత



ప్రజాపక్షం / తానూర్ : మండలంలోని ఝరి మండలంలోని ఝరి (బి) గ్రామానికి చెందిన అక్కెమొల్ల పోసాని బాయికి సిఎం సహాయ నిధి కింద మంజూరైన రూ. 27500 చెక్కును ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సహాయం అందించిన సిఎం రేవంత్‌రెడ్డి, ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, విఠల్‌రెడ్డిలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, దేవదాస్, సాయినాథ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు అవగాహన సదస్సు

ప్రజాపక్షం/ముప్కాల్ : మెండోరా మండలం సోన్‌పేట్ గ్రామంలో ఉపాధిహామీ కూలీలతో ఎస్సై సుహాసినీ మాట్లాడుతూ మీ పిల్లలు వెహికిల్‌పై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని మరలా పిల్లలకు మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూసుకోవాలన్నారు. మరో భయంకరమైన గంజాయికి అలవాటు పడకుండా చూసుకునే బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని కావున మీ పిల్లలను అనుక్షణం గమనిస్తూ ఉండాలని వేసవి కాలంలో చెరువులకు, బావులలో పిల్లలకు ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కావున జాగ్రత్త పడాలని ఈ అవగామన సదస్సులో మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ తోట నర్సవ్వ మల్కేష్, కాంగ్రెస్ నాయకులు నారాయణ, సాయన్న, బాబు పాల్గొన్నారు.

# విఓఎల డిమాండ్లను పరిష్కరించాలి

సమ్మెకు టిఎల్ఎఫ్ మద్దతు



ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో ఐకెపి విఓఎలు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు పెరుగుతోంది. శనివారం మండల కేంద్రంలో జరుగుతున్న నిరసన దీక్షకు టిఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు దల్లా సురేష్ మహాజన్ హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేయడంలో వీఓఏలు కీలక పాత్ర పోషిస్తారని కొనియాడారు. రాత్రింబగళ్లు శ్రమిస్తున్న వీఓఏల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రస్తుతం ఇస్తున్న అరకొర గౌరవ వేతనాన్ని రద్దు చేసి, పెరిగిన ధరలకు అనుగుణంగా నెలకు రూ. 26వేల కనీస వేతనం చెల్లించాలన్నారు. ఐకేపీ వీఓఏ లను వెంటనే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కాలయాపన చేయకుండా ప్రభుత్వం వెంటనే వీఓఏల ప్రతినిధులతో చర్చలు జరిపి, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు శ్రీకాంత్, సాయిచిర, శంకరచారి, అలాగే నాయకులు జాదవ్ ఫకీరా నాయక్, ప్రవీణ, సుధాకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

ప్రజాపక్షం / దిలావర్‌పూర్ : కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు మండల ఇన్‌పుట్ డీలర్స్‌తో సమావేశం వ్యవసాయ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని నాణ్యమైన ఎరువులు మరియు పురుగు మందులు మాత్రమే విక్రయించవలెనని, అనుమతి పత్రాలు, పాయింట్ ఆఫ్ సెల్‌మేషిన్ ద్వారానే రసాయినిక ఎరువులు క్రయ విక్రయాలు జరపవలెను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పారాక్విట్ అనే కలుపు మందును నిషేధించడం వలన అలాంటి కలుపు మందులు అమ్మడం చట్టరీత్యా నేరం, రైతులకు కలుపు మందులు అమ్మేటప్పుడు తగు జాగ్రత్తలు చెప్పి మరీ ఇవ్వవలెను, ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, విత్తనాల



వివరాలను స్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు.నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కూడా విత్తనాలు కొనుగోలు చేసే ముందు బ్యాగులపై ఉన్న వివరాలను పూర్తిగా పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్‌రెడ్డి, ఎస్.ఐ. రవీందర్‌తోపాటు విత్తన డీలర్లు పాల్గొన్నారు.

# చట్టసభల పనితీరుపై విద్యార్థి దశ నుండే అవగాహన అవసరం

కలెక్టర్ భవేష్‌మిశ్రా



ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మహిళా వారోత్సవాలు, స్నేహ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల నమూనా పార్లమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహిస్తున్న మాక్ పార్లమెంట్‌ను తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలు, చట్టసభల పనితీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో ఉత్తమ నాయకులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ నమూనా పార్లమెంట్‌లో విద్యార్థులు ప్రధానమంత్రి, స్పీకర్, ప్రతిపక్ష నాయకులు, కేంద్ర మంత్రుల పాత్రలను ఎంతో సమర్థవంతంగా పోషించారు. మహిళా స్నేహ కార్యక్రమంలో భాగంగా సమాజంలో మహిళల భద్రత, విద్య, సమాన హక్కుల సాధనపై సభలో బిల్లును ప్రవేశపెట్టి లోతుగా చర్చించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాల పాత్రల్లోని విద్యార్థులు వేసిన ప్రశ్నలకు, మంత్రుల పాత్రల్లోని విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. నమూనా పార్లమెంట్ కార్యక్రమానికి సంబంధించిన కలెక్టర్, విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి పరిజ్ఞానాన్ని పరిశీలించారు. నమూనా పార్లమెంట్‌లో ఆసక్తిగా పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజాపక్షం/భీమ్‌గల్ : అట్టహాసంగా ముగిసిన గ్రామ ప్రీమియర్ లీగ్ గత పది రోజుల నుంచి నడుస్తున్న విలేజ్ ప్రీమియర్ లీగ్‌లో ఏడు జట్లు పాల్గొని ఎంతో ఉత్సాహంతో క్రీడా మైదానంలో సమయాన్ని కేటాయించి చెడు వ్యసనాలకు వెళ్లకుండా ఆ పది రోజులు ఎంతో ఆసక్తిగా ఈ క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొని మొదటి బహుమతిగా ట్రోఫీ నగదు బహుమతి 2వ బహుమతిగా నగదు ట్రోఫీని అందజేశామన్నారు. ముఖ్యఅతిథిగా ఎస్సై తిరుపతి, క్రికెట్ స్పాన్సర్స్ సర్పంచ్ గడలా ప్రసాద్, ఉపసర్పంచ్ రాజేశ్వర్, స్నేహ హస్పిటల్ మేనేజ్‌మెంట్ శ్రీనివాస్, వీడీసీ సహకారంతో విజయవంతంగా ముగిసిందని, ఈ సందర్భంగా సర్పంచ్ గడల ప్రసాద్ మాట్లాడుతూ మున్ముందు యువకులకు ప్రతి సంవత్సరం క్రీడా పోటీలు నిర్వహిస్తూ వారిని శారీరక, మానసిక అభివృద్ధికి ఎల్లవేళలా తోడుంటానన్నారు. చెడు మార్గాలు మాని మంచి మార్గంలో ప్రయాణించుటకు



తన సహకారం ఎప్పుడూ ఉంటుందని యువతకు సూచించారు. ఎస్సై తిరుపతి మాట్లాడుతూ యువకులు గంజాయి బారిన పడకుండా తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకరావలని సూచించారు. యువకులచే గ్రామంలోకి గంజాయిని నిషేధిద్దామని గ్రామంలోకి రానివ్వదని యోగులచే ప్రమాణం చేయించగా యువకులు సర్పంచ్ ప్రసాద్ మాటను ఏకీభవిస్తూ మద్దతు తెలిపారు.

# ఎడపల్లి ఎంపిడిఓ కార్యాలయం ముందు బీడీ కార్మికుల ధర్నా



ప్రజాపక్షం/ఎడపల్లి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు, కటాఫ్ డేట్ నిబంధనలు లేకుండా రూ. 4వేల పింఛన్ వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. శనివారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట బోధన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బీడీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.మల్లేష్ మాట్లాడారు. 2023ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే కటాఫ్ డేట్ తొలగించి, అర్హులైన ప్రతి కార్మికురాలికి రూ.4వేల పింఛన్ ఇస్తామని హామీనిచ్చిందని గుర్తుచేశారు. గత పదేళ్ల కాలంలో బీడీ కార్మికులను మోసం చేసినందుకే కెసిఆర్ ప్రభుత్వం పతనమైందని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదేబాటలో పయనిస్తుందని ఆయన హెచ్చరించారు. కేవలం మాటలతో కోటీశ్వరులను చేస్తామంటే కార్మికుల కడుపు నిండదని, ప్రస్తుతం వస్తున్న రూ. 2016లను రూ. 4వేలకు పెంచి తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని, అలాగే పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న బీడీ కార్మికుల వ్యక్తిగత అప్లికేషన్లు ఎంపీడీవోకు అందచేశారు. ప్రభుత్వం స్పందించని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా బీడీ కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కాలేరు గంగాధర్, భాగ్య, లక్ష్మి, సుజాత, లక్ష్మి, రమ, సునందతో పాటు నియోజకవర్గ పరిధిలోని బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం



ప్రజాపక్షం / దిలావర్‌పూర్ : మండలంలోని మాడేగాం గ్రామంలో సర్పంచ్ మారుతీ పటేల్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాబోయే వానాకాలంలో ఇలాంటి విత్తనాలు వాడాలి, ఎక్కడ కొనాలి, బిల్లులను భద్రపరచుకోవడం మోతాదుకు మించి రసానిక ఎరువులు వాడడం వలన కలిగే అనర్థాలు, పంటల అవశేషాలను కాల్చడం వలన వచ్చే నష్టాలు ప్రభుత్వం జీవో నెంబర్ 27 ద్వారా విధించే జరిమానాల గురించి నకిలీ విత్తనాలు, పంటల నమోదు ప్రక్రియ గురించి సేంద్రీయ వ్యవసాయం యొక్క ఆవశ్యకత వ్యవసాయ శాఖ రైతులకు అందించు సేవల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్‌రెడ్డి, తేజస్విని వ్యవసాయ విస్తరణ అధికారి రైతులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

# దిలావర్‌పూర్‌లో మహిళా వారోత్సవాలు



ప్రజాపక్షం / దిలావర్‌పూర్ : మండల కేంద్రంలోని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చైతన్య మండల సమాఖ్య ఆధ్వర్యంలో కిశోర బాలికల ర్యాలి నిర్వహించడం జరిగింది. ఆడపిల్లలకు రక్షణ వరకట్న నిషేధం, ఆడపిల్లలను చదివించడం ఆడపిల్లలకు ఆరోగ్య టెస్టులు, రక్తహీనత చేయించి న్యూట్రీషన్ అందించడం వారి ఆరోగ్యం కాపాడటం ఆటలాడిపించడం సైకిల్ నేర్పడం, శారీరక వ్యాయామం చేయించడం, యోగా నేర్పించడం, మహిళా సాధికారత ఈ సమాజంలో ఆడపిల్లలు ఎలా ఉండాలో చెప్పడం సైబర్ నేరం నుంచి ఎలా తప్పించుకోవాలి ఫోన్ వాడకుండా పుస్తకాలు ఎలా చదవాలి అనే వాటిపై ఈ మహిళా వారోత్సవాలులో భాగంగా సమావేశాలు ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం బోస్ మండల సమైక్యా అధ్యక్షురాలు సునీత, కోశాధికారి, సంయుక్త సీసీలు, గ్రామ సమాఖ్యా అధ్యక్షులు, పలువురు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల పరిశీలన

ప్రజాపక్షం/భీమ్‌గల్ : మండలంలోని కుప్కల్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీఓ సంతోష్‌కుమార్ శనివారం సందర్శించి కూలీలతో మాట్లాడారు. వ్యవసాయ పనులు ఇంకా ప్రారంభం కాకపోవటంతో ఎక్కువ మొత్తంలో కూలీలు ఉపాధిహామీ పనిని వినియోగించుకోవాలన్నారు. గ్రామంలోని జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలీ ఉపాధిహామీ పథకానికి రావలని, ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున కూలీలకు నీరు, నీడ ప్రథమ చికిత్స పెట్టే సౌకర్యాలు కల్పించాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కూలీలకు వేతనాలు సకాలంలో అందడంతో సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీఓ నర్సయ్య, సర్పంచ్ నర్సింగరావు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నవీన్, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్, కూలీలు ఉన్నారు.

# ఏర్గట్లలో పౌర హక్కుల దినోత్సవం

ప్రజాపక్షం/భీమ్‌గల్ : ఏర్గట్ల మండలం తొర్తి గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించామన్నారు. మండల స్థాయి అధికారులు, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామస్థాయి అధికారులు పాల్గొని ఎస్సీ, ఎస్టీల విషయంలో ఎవరు గానీ కులపరమైన వివక్ష చూపకూడదని, అందరూ సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొడపె భూమేశ్వర్, ఉపసర్పంచ్ సుమన్‌గౌడ్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం పెద్దలు లింగన్న, విష్ణు, మల్లన్న, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, అధికారులు సదానంద్, గంగాధర్, ఎఎస్సై లక్ష్మణ్, సీఆర్పీ గంగాప్రసాద్, రవికుమార్, భూమన్న, అనిల్, రాకేష్ పాల్గొన్నారు.

# పశ్చిమబెంగాల్‌లో బిజెపిది చారిత్రక విజయం

మూడు రాష్ట్రాలు మినహా దేశమంతా
ఎన్‌డిఎ పాలనలోనే
బిజెపి ప్రశిక్షణా తరగతుల ప్రారంభోత్సవంలో
స్టేట్ చీఫ్ రామచందర్ రావు



**ప్రజాపక్షం/కరీంనగర్:** ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రధానంగా పశ్చిమబెంగాల్ లో బిజెపి చరిత్ర సృష్టించిందని, బెంగాల్ ప్రజలు బిజెపికి చారిత్రక విజయాన్ని అందించారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అన్నారు. ఈ విజయం బెంగాల్ గడ్డపైన పురుడుబోసుకున్న జనసంఘ్ వ్యవస్థాపకులు శామా ప్రసాద్ ముఖర్జీకి ఇది నిజమైన ఘన నివాళులు అర్పిస్తుందన్నారు. దశాబ్దాలు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పరిపాలన తీరు పట్ల ప్రజలు విసిగిపోయారని, దేశవ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. బిజెపి మోదీ ప్రభంజనం కొనసాగుతుందని, మూడు రాష్ట్రాలు మినహా దేశమంతా ఎన్‌డిఎ పాలనే కొనసాగుతుందన్నారు. పండిత్ దీన్ దయాల్ ప్రశిక్షణ మహా అభియాన్ కరీంనగర్ జిల్లా శిక్షణ తరగతులు శనివారం తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శిక్షణ తరగతులను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి ఆరంభించారు. శిక్షణ తరగతుల వేదిక ప్రాంగణం సమీపంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గ్యాలరీని రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, రాష్ట్ర , జిల్లా ముఖ్యనేతలతో కలిసి ప్రారంభించారు. శిక్షణా తరగతులను ఉద్దేశించి రామచంద్రరావు మాట్లాడుతూ 12 ఏళ్ల బిజెపి పాలనలో దేశం రూపురేఖల్ని ప్రధాని మోదీ మార్చేశారని, నేడు భారత దేశం ప్రపంచంతో అన్ని విషయాలలో పోటీ పడుతూ వరల్డ్ లోనే బలమైన శక్తిగా అవతరించిందన్నారు. పెట్రోల్, గ్యాస్ ధరలపై ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడం సరికాదన్నారు. యుద్ధ కారణంగా అన్ని దేశాల్లో ప్రపంచవ్యాప్తంగా 20 నుండి 80 శాతం ధరల పెరుగుదల ఉంటే, మూడు శాతం మాత్రమే భారత్ లో ధరల పెంపుదల జరిగిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా గడ్డ నుంచి ఎంతోమంది కార్యకర్తలు నాయకులు భారతీయ జనతా పార్టీని నిలబెట్టడానికి కృషి చేశారని, కరీంనగర్ బిజెపి శ్రేణులు పార్టీ కోసం చేస్తున్న పోరాట ప్రతిమ ఎంతో గొప్పదని, ఇక్కడి నాయకత్వ పటిమ కారణంగానే రాష్ట్రంలో ప్రప్రదమంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను కైవసం చేసుకోవడం శుభ పరిణామన్నారు. భారతీయ జనతా పార్టీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సూచించిన ఏకాత్మ మానవ వాదం సిద్ధాంతం ప్రాతిపదికన ఏర్పడిన రాజకీయ పార్టీ అని, సిద్ధాంతమే బిజెపి బలమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. 6 గ్యారెంటీలకు మంగళం పాడిందన్నారు. పనిచేసిన వారికి ఒకటో తారీకు జీతాలు ఇవ్వడం పరిపాటి అయినప్పటికీ , దీనిపై క్యాబినెట్లో చర్చ చేసి మరి ఒకటో తారీకు జీతాలు ఇస్తామని ప్రకటించి గొప్పగా చెప్పుకోవడానికి కాంగ్రెస్కు సిగ్గుండాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఓ ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ , బిఆర్ ఎస్ పాలన ప్రజలందరికీ అర్థమైందని , ఆ రెండు పార్టీలకు తెలంగాణలో భవిష్యత్తు లేదని , ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం వివిధ కాలాంశాలపై బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యంగారు ప్రభాకర్ రెడ్డి , దేవకి వాసు దేవా రావు, అల్జాపూర్ శ్రీనివాస్ , బండారి శాంతి కుమార్ , రాణి రుద్రమలు మాట్లాడారు. శిక్షణా తరగతుల్లో బిజెపి నేతలు, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, బోడిగే శోభ, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మాడ వెంకటరెడ్డి , బత్తుల లక్ష్మీ నారాయణ , ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , ప్రశిక్షణ కమిటీ బాధ్యులు గుజ్జ శ్రీనివాస్, ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, చింతం శ్రీనివాస్ , వివిధ విభాగాల ప్రముక్ లు, ప్రబంధక్ లతో పాటు ప్రజా ప్రతినిధులు, జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ పర్యటన

**ప్రజాపక్షం / జమ్మికుంట :** పట్టణ పరిధిలోని 16వ వార్డును శనివారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ సందర్శించి వార్డు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డులో ఎండకాలం సందర్భంగా ప్రధానంగా నీటి సమస్య ఉందని నల్లా నీరు విప్పినప్పుడు కొంత సమయమే వస్తుందని మహిళలు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. దాంతోపాటు డ్రైనేజీ సమస్య కూడా ఉందని తెలిపారు. స్పందించిన చైర్మన్ నీటి సమస్యతో పాటు డ్రైనేజీ సమస్యను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు యూత్ నాయకులు ప్రశాంత రాజేశ్ , తిరుపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం / జమ్మికుంట :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా శనివారం స్థానిక జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బొమ్మల గుడి శివాలయంలో మహా అన్నదాన ప్రసాద వితరణ చేశారు. కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు మాట్లాడుతూ జిల్లాకు ఎనలేని సేవలందిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు ఆ యురారోగ్యాలతో జీవించాలని రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, టిపిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రవి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సదయ్య, మల్లన్న, చైర్మన్ ముద్దమల్ల రవి, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు రవీందర్, మల్లయ్య, దేశిని కోటి, కౌన్సిలర్లు ఒగ్గు రమేష్, చంద రాజు, పొన్నగంటి విష్ణు, మాచర్ల రాజు, కుతాడి తిరుపతి, దిడ్డి రాము, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డైరెక్టర్ మానుపాటి సూర్య, పొన్నగంటి మధు, చిన్నింటి నాగేంద్ర పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి బిఎల్ఎలతో సమావేశం



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ కార్యాలయంలో శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రజాపండరి ఆధ్వర్యంలో బూత్‌లేవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) సభ్యులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఓటర్ల వివరాల పరిశీలన, కొత్త సభ్యత్వ నమోదు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. మండలంలోని ప్రతీ బూత్‌లో పార్టీని పటిష్టం చేయాలని కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఏ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

బాధితురాలు లక్ష్మి డిమాండ్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గుప్త నిధుల కోసం తప్పకాలు చేశారని నాపై అసత్య ప్రచారం, తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎల్లమ్మగుట్టకు చెందిన బాధితురాలు రేంగి లక్ష్మి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేము ఎలాంటి పూజలు చేయలేదని నాకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయిందని కొన్ని మా ఇల్లు నిర్మాణం కోసమే పూజలు చేసుకున్నామన్నారు. కానీ మా స్థలాన్ని కొందరు అమ్మాలని అడిగారు. నేను వద్దనందుకు వాళ్లు నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. గుప్త నిధుల కోసం పూజలు చేశానని నాపై తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని బాధితురాలు కోరారు.

## అనుమతుల్లేని ర్యాంక్ ఫోర్డ్ అకాడమీని మూసివేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్



**ప్రజాపక్షం/కరీంనగర్:** ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటర్మీడియట్ అడ్మిషన్లు జరుపుతున్న ర్యాంక్ ఫోర్డ్ అకాడమీని వెంటనే మూసివేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రేకుర్తిలోని ర్యాంక్ ఫోర్డ్ అకాడమీ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ.. అకాడమీల పేరుతో, కనీస ఇంటర్మీడియట్ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అడ్మిషన్లు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రకరకాల ఆఫర్ల పేరిట నమ్మిస్తూ, ఒక లాడ్డి కింద రూములను అద్దెకు తీసుకుని అడ్మిషన్ల ప్రక్రియ సాగిస్తున్నారని అన్నారు. అపార్ట్‌మెంట్లలో ఇలాంటి నకిలీ కళాశాలలు నడుస్తున్నా విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైనా ఇంటర్మీడియట్ విద్యాధికారి స్పందించి, జిల్లాలో అనుమతులు లేని ఇంటర్మీడియట్ కళాశాలలు, అకాడమీల పేర్లను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. మోసపూరిత అడ్మిషన్లు చేస్తున్న యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. అధికారులు ఇప్పటికీ స్పందించకపోతే అకాడమీల అకాడమీ పైన ఉద్యమాన్ని ఉద్రిక్తలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అసంపల్లి వినయ్ సాగర్, జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, అక్షయ్, సన్నీ, రాకేష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట్‌కు ప్రీప్రైమరీ పాఠశాల మంజూరు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ప్రభుత్వ ప్రాథమిక విద్యాభివృద్ధిలో భాగంగా నిజాంసాగర్ మండలంలోని ఎంపిపిఎస్ అచ్చంపేట్ పాఠశాలకు ప్రీ ప్రైమరీ పాఠశాల మంజూరైనట్లు మండల విద్యాశాఖ అధికారి వై.తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ప్రీ ప్రైమరీ తరగతుల ద్వారా విద్యార్థుల్లో పాఠశాల పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు వారి మానసిక, సామాజిక, భాషా నైపుణ్యాలు అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, బోధన, అభ్యాస సామాగ్రి, తరగతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని గ్రామప్రజలు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంఇఒ కోరారు.

## తక్కడపల్లి ప్రతిభకు 'పవర్ ఉమెన్' అవార్డు




**ప్రజాపక్షం/పిట్లం:** హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి నోవాటెల్‌లో టైమ్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన పవర్ ఉమెన్ 2026 జాతీయ అవార్డులలో క్రీడలు (మార్షల్ ఆర్ట్స్ అండ్ కంబాట్ స్పోర్ట్స్) విభాగంలో తక్కడపల్లి ప్రతిభ అవార్డు అందుకున్నారు. గ్రామీణ ప్రాంతం నుండి అత్యాధిక అంతర్జాతీయ పతకాలు సాధించి, 6 వేల మంది బాలికలకు ఉచితంగా స్వీయ రక్షణ ఇచ్చినందుకు సాధికారతకు ప రతీకగా తక్కడపల్లి ప్రతిభను సత్కరించారు. తనని ఈ అవార్డుకు నామినేట్ చేసిన బృహస్పతి టెక్నాలజీస్ ని ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతిభ ఇంతకుముందు ఖేల్ భూషణ్ అవార్డు, అష్టలక్ష్మీ అవార్డు, ఎఫ్‌టీసీ ప్రత్యేక అవార్డు, సేవాభారత్ అవార్డు, స్పోర్ట్స్ ఐకాన్ అవార్డు, ఉత్తమ వాలంటీర్, ఫ్రైడ్ ఆఫ్ హైదరాబాద్ అవార్డులను అందుకున్నారు.

## హనుమాన్ ఆలయంలో అన్నదానం

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని అతి పురాతనమైన బాగుల హనుమాన్ మందిరంలో శనివారం రోజు అక్కడికి వచ్చి పోవు అనేక మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. బాగుల హనుమాన్ మందిరంలో గత కొన్ని రోజుల నుంచి ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలే కాకుండా ఇతర గ్రామస్తులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేస్తున్నారని వారు తెలిపారు.

## మున్సిపల్ టెండర్లపై న్యాయ విచారణ జరిపించాలి

గుడికందుల సత్యం



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 89 పనులకు టెండర్ వేయగా 69 పనులకు సింగిల్ టెండర్ రావడం వెనక ఉన్న ఆంతర్యం ఏంటని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం ప్రశ్నించారు.50 కోట్ల రూపాయలు గోల్ మాల్ చేసేందుకు అధికార బిజెపి కార్పొరేటర్లు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి, అంతా కలిసి కుమ్మక్కై ప్రభుత్వాదాయానికి గండి కొట్టే విధంగా ఇతరులను టెండర్లు వేయకుండా ఒకే పనికి ఒకే టెండర్ వచ్చే విధంగా వ్యవహరించారని, దీనిపైన మున్సిపల్ కమిషనర్ గారు న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అధికారం చేతిలో ఉంది కదా అని ప్రజాధనాన్ని లూటీ చేయాలని ప్రయత్నిస్తే కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో అవకతవకలను బయటపెడతామని, ఇప్పటికైనా ఐఏఎస్ అధికారిగా ఉన్న మున్సిపల్ కమిషనర్ న్యాయవిచారణ జరిపించి టెండర్లు తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు.